## “ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ బైబిల్ టెక్నాలజి” స్థాపించడం వెనుకాల...

### (The History Behind the Foundation of Institute of Bible Technology, Hyd)

నాటి నుండి నేటి వరకు ప్రపంచంలోని ఏ క్రైస్తవ సంఘం, సంస్థలు, బైబిల్ కళాశాలలు, యూనివర్శిటీలు తమ బైబిల్ కళాశాలలకు పెట్టనటువంటి పేరును మా కళాశాలకు “ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ బైబిల్ టెక్నాలజి” (Institute of Bible Technology) అని పెట్టడం ఎంతో మంది సువార్తికులను, పాస్టర్లను, రెవరెండు-బిషప్‌లను, బైబిల్ వేదాంత కళాశాల ప్రిన్సిపాల్స్, డైరెక్టర్స్‌ను సైతం ఆశ్చర్యానికి గురి చేసింది. అందరు “బైబిల్ థియాలజీ” (Theology) అంటుంటే, మేము బైబిల్ టెక్నాలజి అని ఎందుకు పేరు పెట్టామంటే....

ఈ సకల చరాచర ప్రకృతిలోని ప్రతి పదార్థపు ఉనికిని గుర్తించడం ఓ శాస్త్రం(Science), అయితే ఆ సైన్సును మానవాళి మేలుకోసం ఉపయోగించే విధానాన్ని టెక్నాలజి (సాంకేతికత - Application of the Science is Technology) అయినట్లయితే, ఈ టెక్నాలజికి కావాల్సిన పరికరాల సృష్టిని ఇంజనీరింగ్ (Engineering) అంటున్నాము గదా. ఉదా:- నీటి ఆవిరి (Steam) కి ఓ పరికరాన్ని కదిలించే శక్తి ఉన్నదని కనుక్కోవడం సైన్సు. దీని ద్వారా టర్బైన్‌ను, జనరేటర్‌ను తిప్పి విద్యుత్‌ను ఉత్పత్తి చేయడం టెక్నాలజి. దీనికి కావాల్సిన పరికరాలను (బాయిలర్, టర్బైన్, జనరేటర్) తయారు చేయడమే ఇంజనీరింగ్ విద్య.

మానవమతినుండి పుట్టిన సకల శాస్త్రాలకు మూలమైన ప్రకృతిని సృష్టించిన సర్వేశ్వరుని ఉనికిని, సంకల్పాన్ని తెలియజేసే మహాజ్ఞానమే మనయొద్ద ఉన్న దేవదేవుని వాక్యం. శాస్త్రోక్తమైన ఈ జ్ఞానాన్ని సర్వమానవాళి మనుగడ, రక్షణ, పరలోక ప్రాప్తికోసం ఉపయోగించే ఉత్తమమైన విధానమే మా ఈ బైబిల్ టెక్నాలజి (Application of God's Science Through Preaching the Kingdom of Gospel to touch the Human Heart and change the mindset of Mankind is Bible Technology) బోధలోని ముఖ్య ఉద్దేశం, అదే దేవుని అనాది సంకల్పం.

సుమారు 1500 సంవత్సరాలు దేవుని ప్రవక్తలు, న్యాయాధిపతులు, రాజులు, శాస్త్రులు - పరిసయ్యులు, యూదా మతాధికారులు చేయలేని పనిని ఆ తండ్రియైన దేవుని ప్రియకుమారుడైన క్రీస్తు కేవలం 33 సంవత్సరాలలో ఎలా చేయగలిగాడో అని జాగ్రత్తగా ఆలోచించి, (మార్కు 4:21-24) ఆయన శిష్యులు, అపొస్తలులు సుమారు 100 సంవత్సరాల లోపుననే ఆనాటి భయంకరమైన ఇశ్రాయేలీయులను, అన్యులను ఎలా క్రీస్తులో, మరియు దేవునిలో పరిపూర్ణులుగా నిలుపగలిగారోనని పరిశీలించి, (అపొ.కా. 17:11,12; 2కొరింథీ 13:5) పరిశోధించి, వారి ఆలోచనా విధానాన్ని అనగా వారు ఉపయోగించిన టెక్నిక్‌ను నేటి ప్రజలందరి మీద కూడా ప్రయోగిస్తున్నాం. దాదాపు రెండు (2000) వేల సంవత్సరాలుగా మన పోప్‌లు, బిషప్‌లు, రెవరెండులు, బోధకులు, బైబిల్ పండితులు ఎంతో మంది దివారాత్రులు ఎన్నో విధాలుగా సువార్తను ప్రకటిస్తున్నా... ప్రకటించే వారు, వినేవారు కూడా ఏ మాత్రం మార్పు చెందకుండా

క్రీస్తు యేసు నామాన్ని అన్య జనుల మధ్యన అవమానించుచున్నారు గదా. ఈ లోపాన్ని సరిదిద్ది ప్రతివారి మోకాలు క్రీస్తు నామంలో దేవుని ముందు వంగునట్లు చేయడం మా బైబిల్ టెక్నాలజి ప్రధాన ఉద్దేశం. అంతేగాని లోక సంబంధమైన సైన్సు, టెక్నాలజిలు బోధించడం కాదు.

ఉదా:– ఒక బస్సు డ్రైవర్‌కు దానిని నడపడంలో ఎంతో నైపుణ్యం, అనుభవం ఉండవచ్చు. కాని ఆ బస్సు ఫెయిల్ అయితే అతడు దానిని అక్కడే ఆపి ఆ బస్సు డిపోకు ఫోన్ చేస్తాడు. అయితే బస్సు డిపోలో మెకానిక్ లేదా టెక్నీషియన్ ఉంటాడు. అతడు ఆ బస్సును రిపేరు చేసి, డ్రైవ్ చేసి తీసుకెళ్ళుతాడు. అలాగే నేటి బోధకులు తాము ఎవరి దగ్గరనో నేర్చుకొన్న దానినిబట్టి కేవలం సువార్తను (ఉద్యోగంలాగే) బోధిస్తున్నారు గాని ఎవరైనా వారి విశ్వాసాన్ని ప్రశ్నిస్తే అనగా బ్రేక్ వేస్తే పలాయనం చిత్తగించేసి దేవుడే చూసుకొంటాడు అంటున్నారు. దేవుడే చూసుకొంటే వీరెందుకు బైబిల్ పట్టుకోవడం. అందుకే చదివి(1పేతురు 1:10–22) బైబిల్‌లోని దేవుని రాజ్య సువార్తను కాలానుగుణంగా ఆయా ప్రాంతాల మనుషుల మనస్సు నెరిగి, ఎదురించువారికి బెదరకుండా అందరి ప్రశ్నలకు సాత్వీకంతో సమాధానం చెప్పే (1పేతురు 3:13–18) బైబిల్ నిపుణులను (టెక్నీషియన్స్) మరియు దైవ జ్ఞానంలో పరిపూర్ణులనుగా (2తిమోతి 3:17,18) తయారు చేస్తూ సిద్ధాంతాలు, అనుభవ సాక్ష్యాలపేరుతో ముక్కలైపోతున్న క్రీస్తు సంఘాలను వాక్యంలో ఒక్కటిగా (యోహాను 17:17–23) చేయడమే మా ఆశయం అదే దేవుని చిత్తం (ఎఫెసి 1:3–12). అలాగే ఓ కంప్యూటర్ ఆపరేటర్‌కు దాని మెకానిక్ (Technician) కున్న తేడా తెలుసుకొంటే మా ఉద్ధేశాన్ని సులువుగా గ్రహించగలరు.

అన్యజనులకు అనగా నేటి ప్రపంచ మానవాళి అందరికి సువార్తికుడైన పౌలు (రోమా 2:16, 16:25–27) దైవ వాక్యాన్ని బోధించిన విధానాన్ని (ఎఫెసి 3:1–11) ఆలోచించి గ్రహించి, ఆయనలాగే తమ ఆస్తి–అంతస్తులను పెంటగా ఎంచుకొని, స్వహస్తాలతో కష్టపడి పని చేసి, ఉచితముగా సువార్తను సమయమందును –అసమయమందును సకల విధములైన అనుభవ జ్ఞానంతో (ఫిలిప్పీ 2:9–11) ప్రకటించి ఈ తరంలోని కొందరినైనా, రాబోయే తరాలలో ఎందరినో రక్షణలోనికి నడిపించి, విశ్వామందు స్థిరముగా నిలిపి, అపవాది తంత్రాలను తెలుసుకొని, వానిని ఎదిరించి, మంచిపోరాటం పోరాడి, విశ్వాసాన్ని కాపాడుకొనే సువార్తికులకు తర్ఫీదు నివ్వడమే మా **"ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ బైబిల్ టెక్నాలజి, హైదరాబాద్"** వారి ఆశ–ఆశయం. 1992లో దీనిని స్థాపింపజేసి నేటి వరకు ఎల్లప్పుడు విజయోత్సవంతో మమ్మును ఊరేగిస్తున్న దేవునికి స్తోత్రం. మాతోపాటు ఈ సజీవయాగంలో పాల్గొనండి, ప్రార్థించండి, సహకరించండి...

---

రారాజు క్రీస్తు యేసు రాజ్య విస్తరణలో మీ సోదరుడు

**డా॥ బొంకూరి జాన్** మరియు

నా జతపనివారు

***(Institute of Bible Technology & Temples of God Prayer Center - Church)***